గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎం.ఎస్. రామచంద్ర రావు

క్రిమినల్ అప్పీలు నెంబరు. 133/2015

తీర్పు:

ఎం.ఓ.4ను ప్రభుత్వమునకు స్వాధీనము చేయు పరిమితి వరకు, ఆదేశించు తీర్పు నిచ్చియున్న,ఎస్.సి.నెంబరు.381/2013 నందు తేది.16-12-2013 నాటి రెండవ అదనపు సెషన్సు న్యాయమూర్తి, జగిత్యాల, కరీంనగర్ యొక్క తీర్పును ప్రశ్నించుచూ, శిక్షస్మృతి, సెక్షన్ 454 క్రింద ఈ అప్పీలు దాఖలు చేయబడినది.

2. అప్పీలుదారుని న్యాయవాది శ్రీ డి. భాస్కర్ రెడ్డి మరియు తెలంగాణా రాష్ట్రము తరపున ప్రాజ్ఞులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినినాము.

3. వాస్తవ ఫిర్యాది, భర్తయైన గంగ రాజంను, హత్య చేసినందుకు గాను, ముగ్గురు వ్యక్తులు, భారత శిక్షాస్మృతి, సెక్షన్లు 302, మరియు 201 క్రింద నేరమునకు పాల్పడినట్లు నిందారోపణ చేయబడినారు అనునది పేర్కొన్న సెషన్సు కేసులోని సంక్షిప్త వాస్తవములు. వారిలో, ఏ-1 చనిపోయినాడు మరియు కేసు ఆయన పై రద్దు చేయబడినది.

4. సవాలు చేయబడిన తీర్పు ద్వారా ఎ-2 మరియు ఎ-3 నిర్ధోషులైనారు.ప్రస్తుత అప్పీలుదారుడు నిందితులలో ఒకరుగాలేరు. ఎం.ఓ-4 మోటారు సైకిల్, ఎపి 36 ఎటి 3882 రిజిస్ట్రేషన్ నెంబరుగా కల్గియున్నది, దానికి తాను యజమానియని, క్లెయిమ్ చేయుచున్నాడు.ఆయన ప్రకారం, కేసు దర్యాప్తు చేయుచున్న

పోలీసులు ద్వారా ఎక్జిబిట్ పి.-17 పంచనామాలో, ఉన్న వాహనము ఎ-2, ఇంటి వద్ద స్వాధీనము చేసుకొనబడినది.సవాలు చేయబడిన తీర్పు మోటారు సైకిలు ప్రభుత్వమునకు జప్తు చేయవలెనని ఆదేశమిచ్చిన కారణము తెలియచేయలేదు.

ఈ వాహనమును నేరము చేయుటలో వాడబడినట్లుగా ప్రాసిక్యూషన్ యొక్క వ్యాజ్యము కూడా కాదు.

5. దరఖాస్తు దారుడు, చెప్పబడిన వాహన యజమాని అనియు, మరియు, నిర్ధోషిగా ప్రకటించబడిన ఎ-2 స్వాధీనము నుండి, పోలీసు ద్వారా స్వాధీనము చేసుకొనబడినదని, పిటిషనరు న్యాయవాది వాదించెను; మరియు ఆయన వాహన యజమాని కనుక, ఆయనకు వాహనమును విడుదల చేయవలెనని ఆదేశించ వల్సియుండెను.

6. విజ్ఞులు, ప్రభుత్వ న్యాయవాది కూడా, ఏ కారణం పై ప్రశ్నించబడుతున్న వాహనమును ప్రభుత్వము స్వాధీనమునకు అర్హమై ఉన్నదో, ఎటువంటి కారణములను చూపలేకపోయెను.

7. పై వాహనమును స్వాధీనమునకు ఆదేశించుట వరకు, రెండవ అదనపు సెషన్సు న్యాయమూర్తి జాగిత్యాల కరీంనగర్ యొక్క సెషన్స్ కేస్ నెం. 381 /2013 తేదీ.16-12-2013 తీర్పును రద్దు చేయుచు వ్యాజ్యములోని ధృక్కోణములో, ఈ అప్పీలు పరిష్కరించబడినది.దాని స్వంతదారునిగా, జాగిత్యాల, కరీంనగర్ రెండవ అదనపు సెషన్సు న్యాయమూర్తిని, అప్పీలుదారుడు తన యజమానినని నమ్మకము కలుగచేయుట లోబడి, దానిని అతనికి విడుదల చేయవలెను. లేనట్లైతే, క్రింది కోర్టు

ఉత్తర్వు స్థిర పడును.

8. క్రిమినల్ అప్పీలు నెం.133/2015 లోని ఉత్తర్వులు దృష్ట్యా, ఇతర దరఖాస్తులలో ఉత్తర్వులు అవసరం లేదు.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

---------------------------

న్యాయమూర్తి, ఎం.ఎస్. రామచంద్ర రావు

తేదీ: 12-02-2015
గమనిక: (03)

మూడు రోజుల్లో
సిసిని జారీ
చేయండి.